RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 292 శుక్రవారం, నవంబర్ 13, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

మూడు టిమ్స్‌కు ఒకే రిక్రూట్‌మెంట్..

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్12: రాష్ట్రంలోని మూడు టిమ్స్ ఒకే రిక్రూట్‌మెంట్ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉద్యోగుల బదిలీలు ఈ మూడు టిమ్స్ మధ్య జరిగేలా ఉండాలని సూచించారు. గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వైద్య ఆరోగ్య శాఖపై సీఎం రేవంత రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హౌస్ కీపింగ్ పూర్తిగా అవుట్ సోర్సింగ్‌కు ఇవ్వాలని స్పష్టం చేశారు. డాక్టర్స్ పూర్తిగా వైద్యంపైనే దృష్టి సారించేలా చూడాలని పేర్కొన్నారు. హాస్పిటల్ నిర్వహణ అత్యంత కీలకమని గుర్తు చేశారు. నిమ్స్‌లో బెడ్స్ ఖాళీ లేకుంటే.. రోగులను సనత్ నగర్ టిమ్స్‌కు తరలించాలని ఆదేశించారు. ఈ క్రమంలో నిమ్స్, టిమ్స్ మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు.సనత్ నగర్ టిమ్స్‌లో డాక్టర్స్ నియామకం పూర్తయ్యే వరకు బయట నుంచి డాక్టర్స్‌ను నియమించుకోవాలని సూచించారు. టిమ్స్, ప్రభుత్వ



వైద్య కళాశాలలకి అదనంగా కావాల్సిన నిధులని మంజూరు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. జూన్ 2వ తేదీన నాటికి అన్ని టిమ్స్ అందుబాటులోకి రావాల్సిందేని అధికారులకు ఆదేశించారు. డిసెంబర్ నాటికి ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణం పూర్తి కావాలని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు విషయంలో సాంకేతికతను వినియోగించాల్సి ఉందని అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తు, సీఎంవో కార్యదర్శి మాణిక్ రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ , రవాణా, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి ఇలంబర్తి ,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ముషర్రఫ్ అలీ ఫారూఖీ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ , రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జజూ హనుమంత్ కొండిబా, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎన్. వాణి , నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్, ఎఃమీ సనత్‌నగర్ డైరెక్టర్ డాక్టర్ నరేందర్,
తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

నాంపల్లి కోర్టుకు

హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: 2021 నాగార్జునసాగర్ ఉప ఎన్నికల ప్రచా రానికి సంబంధించిన కొవిడ్ నిబంధనల ఉల్లం ఘన కేసులో సీఎం రేవంత్‌రెడ్డి నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. అప్పట్లో టీపీసీసీ అధ్య క్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి.. నల్గొండ జిల్లా చలకుర్తిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ సమయంలో మాస్కులు ధరించకుండా, భౌతిక దూరం పాటించకుండా ప్రచారం చేశారనే ఆరోప ణలతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసులో వాంగ్మూలం నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. తెలం గాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి గురువారం హైదరాబా ద్‌లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు.

22-A నిషేధిత భూ సమస్యలకు

శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యం

: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నవంబర్ 12: 22-ఎ నిషేధిత భూములకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన సచివాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సం గారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో సమావేశ మ య్యారు. కాగా.. నిషేధిత భూముల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.'22-ఎ నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలి. 22-ఎ దరఖాస్తులన్నీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి. ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదు. పరిష్కారంలో జాప్యం చేస్తే సహించేది లేదు. ఈ మేరకు కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లు ప్రత్యేక చొరవ చూపాలి. ప్రతి వారం 22-ఎ భూ సమస్యలపై జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించాలి.



పరిష్కారం కాని సమస్యలను ఉన్నతస్థాయి కమిటీకి పంపాలి.

యూఎల్‌సీ సమస్యలపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలి. జీవో 59, 76, 118 అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. దాంతోపాటు.. 22-ఎ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు చర్యలు చేపట్టండి. వాటికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించండి. అర్హులైన భూ యజమా నులకు త్వరితగతిన న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలి. అయితే.. ప్రభుత్వ భూముల విషయంలో నిబం ధనలు కచ్చితంగా పాటించండి' అని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రెస్ రిలీజ్‌ల కాలం పోయింది..

ఇప్పుడంతా ఇన్‌స్టా రీల్స్..!



న్యూఢిల్లీ :మీడియాతో తనకు సుదీర్ఘ కాలంగా అనుబంధం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మీడియా ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ లేదని ఆయన చెప్పారు. విపత్తులు, సంక్షోభాల సమయంలో క్షేత్రస్థాయి రిపోర్టర్‌లు కథనాల కోసం ఎంతదూరమైనా వెళ్తారని ప్రశంసించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయం జర్నలిస్టుల కోసం ఏ మిలన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు.విలేకరులతో తనకు సుదీర్ఘకాల అనుబంధం ఉన్నదని, బీజేపీలో చేరిన తొలినాళ్లలో మీడియా ఈవెంట్ల కోసం కుర్చీలువేసే బాధ్యత తనదే ఉండేదని, అప్పట్లో తాను విలేకరులతో చాలా విషయాలు మాట్లాడేవాడినని ప్రధాని తెలిపారు. గడిచిన కొన్నేళ్లలో జర్న లిజంలో ఎన్నో మార్పులు వచ్చాయని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఒకప్పుడు మీడియా సమావేశాల ప్రసారం కోసం అవుట్‌సైడ్ బ్రాడ్‌కాస్ట్ వ్యాన్లను ఉపయోగి ంచేవారని, ఇప్పుడు మొబైల్ ఫోనే బ్రాడ్‌కాస్ట్ వాహనంగా మారిపోయిందని చెప్పారు.గతంలో ఏదైనా కార్యక్రమం జరిగితే పత్రికా ప్రకటనలు ఇచ్చేవారని, ఇప్పుడు సామాజిక మాధ్యమాల విస్తృతితో అన్నీ ఇన్‌స్టా రీల్స్‌లోనే తెలిసిపోతున్నాయని మోదీ అన్నారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రధాని వివరించారు.

7 కోట్లు ఇవ్వండి..

కేజ్రీవాల్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపు



న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ బెదిరింపులు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఫోన్ వచ్చినట్లు తెలిసింది. ఏడు కోట్లు చెల్లించాలంటూ ఓ వ్యక్తి డిమాండ్ చేశాడు. తిలక్ నగర్ ఎమ్మెల్యే జార్నైల్ సింగ్ నవంబర్ 6వ తేదీన తన ఫిర్యాదులో ఈ విషయాన్ని పేర్కొన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నట్లు ఆ ఎమ్మెల్యే తెలిపారు. ఒకవేళ డిమాండ్ చేసిన డబ్బు ఇవ్వకుంటే, ఆప్ చీఫ్ కేజ్రీవాల్‌తో పాటు ఆమె కూతుర్ని హతమార్చనున్నట్లు ఆ వ్యక్తి పేర్కొన్నారని ఎమ్మెల్యే చెప్పారు. బీఎన్ఎస్, ఐటీ చట్టం ప్రకారం మోహలీ పోలీసులు కేసును రిజిస్టర్ చేశారు. సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ ఈ కేసును విచారిస్తున్నారు. అనుమానిత ఫోన్ కాల్ రికార్డులను పోలీసులు పరిశీలిస్తున్నారు. కేజ్రీవాల్, ఆయన కుమార్తె హర్షితా కేజ్రీవాల్‌కు ప్రత్యేక భద్రత కల్పించాలని ఎమ్మెల్యే జార్నైల్ సింగ్ డిమాండ్ చేశారు.

పురుషులతో సమానంగా

మహిళా క్రీడాకారులు పోటీపడాలి

: మాజీ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట : సిద్దిపేట లో అండర్ 19 మహిళా రాష్ట్ర స్థాయి క్రికెట్ మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. సిద్దిపేట లో జాతీయ, రాష్ట్ర స్థాయి క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించే స్థాయి లో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు . గతంలో ఎన్నో రాష్ట్ర స్థాయి రంజీ మ్యాచ్ లు జరిగాయన్నారు. సిద్దిపేట స్టేడియం లో రాష్ట్ర స్థాయి మహిళా క్రికెట్ వేదిక కావడం సంతోషకరమని చెప్పారు. పురుషులతో సమానంగా మహిళా క్రీడాకారులు పోటీ పడాలని కోరారు.



జెన్సెన్ హువాంగ్ స్థానంలో టిమ్ కుక్..

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



అమెరికా: చైనా స్పై, కంపెనీలో ఉద్యోగినితో వివాహేతర సంబంధాలు పెట్టుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రపంచ ఏఐ చిప్‌ల దిగ్గజ కంపెనీ ఎన్విడియా సీఈఓ తన పదవికి రాజీనామా చేశారు. జెన్సెన్ హువాంగ్ పదవి నుంచి తప్పుకోవడంతో ఆయన వారసుడి కోసం అన్వేషణ మొదలుపెట్టారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. సంచలన సలహా ఇచ్చారు. యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పేరు ఎన్విడియా కొత్త బాస్ పదవికి ఆయన సూచించడం గమనార్హం.చైనా స్పైగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అలీసా హువాంగ్, కంపెనీ ఎగ్జిక్యూటివ్‌తో వివాహేతర సంబంధాలు వెలుగులోకి రావడంతో ఎన్విడియా సీఈఓ పదవికి జెన్సెన్ హువాంగ్ తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన వారసుడి ఎంపిక చేసే వరకు తాత్కాలిక సీఈఓగా కంపెనీ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ కొలెట్టే క్రెస్‌ను నియమించారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హువాంగ్ స్థానంలో యాపిల్ సీఈఓ టిమ్ కుక్ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు ఆయన తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.“అద్భుతమైన పనితీరు కనబరిచిన ఎన్విడియా జెన్సెన్ హువాంగ్ ఇప్పుడు రాజీనామా చేయడంతో ఆయన స్థానాన్ని భర్తీ చేయగల ఏకైక వ్యక్తి యాపిల్ చెందిన టిమ్ కుక్.

“పొత్తుల్లో విభేదాలు సహజమే కానీ”...

కళ్యాణ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి:విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ 2026లో సీఎం చంద్రబాబునాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో.. ముఖ్యంగా పార్టీల పొత్తుల్లో ఉన్నప్పుడు భిన్నాభిప్రాయాలు, మనస్పర్థలు రావడం సహజమైన విషయమని, కానీ తమ మధ్య ఎలాంటి అభిప్రాయ బేధాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ పోషిస్తున్న పాత్రను అభినందిస్తూ సీఎం చంద్రబాబు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ప్రపంచ సంపదలో 50 శాతానికిపైగా మహిళల పేరుతో ఉండే రోజును చూడాలని తాను కోరుకుంటున్నానని, ప్రారంభంలో వ్యతిరేకత ఎదురైనప్పటికీ, విద్య, ఉద్యోగాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.ఏపీ అధికార చీణాా కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) మధ్య విభేదాలు ఉన్నాయంటూ



అప్పుడప్పుడూ వచ్చే ఊహగానాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెక్ పెట్టారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ 2026లో సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడారు. ఈ సందర్భంగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి ఆయన అత్యంత సానుకూల వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో.. ముఖ్యంగా పార్టీల పొత్తుల్లో ఉన్నప్పుడు భిన్నాభిప్రాయాలు రావడం అత్యంత సహజమైన విషయమని, కానీ తమ మధ్య ఎలాంటి అభిప్రాయ బేధాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ పోషిస్తున్న పాత్రను అభినందిస్తూ సీఎం చంద్రబాబు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.హార్దిక్ పాండ్యను తీసుకోవడం వెనుక పంజాబ్ కింగ్స్ ప్లానేంటి? ఐపీఎల్ టైటిల్ కోసం సమకాలీన రాజకీయ పరిస్థితులు, పాలనాపరమైన అంశాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వ తీరుపై సీఎం మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ విశ్వసనీయత గల లీడర్ అని అన్నారు. తమ మూడు పార్టీలు కలిసి... తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలు పూర్తి సమన్వయంతో పని చేస్తున్నాయని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు...

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తగంగా ఉండాలి..

- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు



పరిగి, నవంబర్ 13 (తెలంగాణ డైలి న్యూస్) : సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు,పరిగి పట్టణంలోని డాక్టర్ జగన్ మోహన్ పాఠశాలలో విద్యార్థుల కు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.


– బాల్య వివాహాలు నేరం

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

– మత్తు పదార్థాలు హానికరం

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్ మెంట్, షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చుక్కాయిపల్లి ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన



చుక్కాయిపల్లి : తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు రూ. 6.5 కోట్ల అంచనా వ్యయంతో చుక్కాయిపల్లి ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. మొదటి ఫోటోలో ఆయనకు పూలమాల, బొకేలతో స్వాగతం పలుకుతుండగా, రెండవ ఫోటోలో స్థానిక నాయకులు మరియు అధికారులతో కలిసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు...

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తగంగా ఉండాలి..

- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు



పరిగి, నవంబర్ 13 (తెలంగాణ డైలి న్యూస్) : సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు,పరిగి పట్టణంలోని డాక్టర్ జగన్ మోహన్ పాఠశాలలో విద్యార్థుల కు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

– బాల్య వివాహాలు నేరం

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

– మత్తు పదార్థాలు హానికరం


మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్ మెంట్, షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 12

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాధుల లక్ష్మీనారాయణ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వడ్లూరి చంద్రం ఉపాధ్యక్షులు సాధుల ప్రభాకర్ కనకట్ల యాదగిరి ప్రధాన కార్యదర్శి తలకు శ్రీనివాస్ కార్యదర్శి గజం స్వామి కోశాధికారి దొంతి చంద్రం గారు మండల సీనియర్ నాయకులు దొంతి సిద్దా గౌడ్ మండల సీనియర్ నాయకులు తొంటా దురపతి పంచాయతీ పాలకవర్గ సభ్యులు యాదగిరి కుమ్మరి గోపాల్ మరియు గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు తదితరుల పాల్గొన్నారు

కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి రఫీక్ అలీ శుభాకాంక్షలు



కొల్లాపూర్: కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌లకు ఆర్టీఐ (=×) రాష్ట్ర కార్యదర్శి కె.ఎం. రఫీక్ అలీ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాంతీయ రైతాంగానికి మెరుగైన సేవలు అందించడంలో మరియు మార్కెట్ యార్డ్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌లను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.?

పెట్టుబడుల స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్.. విశాఖ సీఐఐ సదస్సులో రూ. 9.89 లక్షల కోట్ల ఒప్పందాలు

సీఎం చంద్రబాబు నాయుడు



విశాఖపట్నం,:303 ఎంఓయూలతో మొత్తం పెట్టుబడుల విలువ రూ. 32 లక్షల కోట్లకు చేరిక: పారిశ్రామిక దిగ్గజాలకు ఆహ్వానం 'మేడ్ ఇన్ అమరావతి' ముద్రతో క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ.. డ్రోన్ సిటీ ఏర్పాటుకు శ్రీకారం గ్రీన్ హైడ్రోజన్, సెమికండక్టర్, స్పేస్ విజన్ సహా కీలక రంగాలకు అత్యధిక ప్రాధాన్యత '12 ఎక్స్ స్పీడ్ ఆఫ్ అప్రూవల్స్' విధానంతో పారిశ్రామిక అనుమతుల మంజూరులో సరికొత్త వేగం

అభివృద్ధి చేయడం చేతకాక.. ప్రతిపక్షాలపై విమర్శలా..

- కోడంగల్ అభివృద్ధిపై సీఎం ప్రమాణం చేయాలి..

- లగచర్ల అడవి వెనుక కమిషన్ల బాగోతం

- కోడంగల్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలి

- బీఆర్ఎస్ నేత ఎరన్‌పల్లి శ్రీనివాస్ తీవ్ర ఆరోపణలు



కోడంగల్, నవంబర్ 13 (తెలంగాణ డైలి న్యూస్) :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కోడంగల్ అభివృద్ధిని విస్మరిస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం కోడంగల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి పనితీరుపై మరియు ప్రభుత్వ ప్రాధాన్యతలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పోలేపల్లి ఎల్లమ్మ దేవతపై ఒట్టు వేసి సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చిన తరహాలోనే, కోడంగల్ మండల సమగ్ర అభివృద్ధిపై కూడా ప్రజల సమక్షంలో ప్రమాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

– అడవుల అభివృద్ధి వెనుక ఆంతర్యమేమిటి?

కోడంగల్ ప్రజలు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రి స్థాయికి చేర్చితే, అదే ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమని శ్రీనివాస్ పేర్కొన్నారు. మైకు దొరికినప్పుడల్లా కోడంగల్ తన రాజకీయ పునాది అని చెప్పుకునే ముఖ్యమంత్రి, ఆచరణలో మాత్రం ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు నివసించే పట్టణాలు, గ్రామాలను వదిలేసి లగచర్ల అడవి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వెనుక ముఖ్యమంత్రి సొంత ప్రయోజనాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. కమిషన్లు, వ్యక్తిగత ప్రయోజనాల విషయంలో చూపుతున్న శ్రద్ధను నియోజకవర్గ అభివృద్ధిపై ఎందుకు చూపడం లేదని నిలదీశారు.

– హకింపేటకే పరిమితమైన అభివృద్ధి

నియోజకవర్గ కేంద్రమైన కోడంగల్ మండలాన్ని పక్కనపెట్టి, అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను హకింపేటకే పరిమితం చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఎరన్‌పల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచారు.కోడంగల్‌ను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించి, అన్ని డివిజన్ కార్యాలయాలను ఇక్కడే ఏర్పాటు చేయాలి. కోడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించాలి. ఎరన్‌పల్లి గ్రామ శివారులో మెడికల్ కళాశాల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించాలి.

– రైతు మేళా నిర్వహణపై విమర్శలు

రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రభుత్వం రైతు మేళా' నిర్వహించడాన్ని శ్రీనివాస్ తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తిస్థాయి రుణమాఫీ జరగలేదని, సన్నధాన్యానికి బోనస్ అందలేదని, యూరియా కొరత మరియు రైతు భరోసా జాప్యంతో రైతులు సతమతవ ుతున్నారని ఆయన ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా రైతు మేళా పేరుతో సభలు పెట్టడం కంటే, ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు.

– రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి

రైతు మేళా వేదికపై రైతుల సమస్యలు, సాగునీరు, నిరుద్యోగంపై చర్చించాల్సింది పోయి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లపై విమర్శలు చేయడానికే ప్రాధాన్యత ఇచ్చారని శ్రీనివాస్ మండిపడ్డారు. ప్రజా సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. అలాగే, కోడంగల్ ప్రాంతంలోని కొందరు స్థానిక నాయకులు కేసీఆర్, కేటీఆర్ మరియు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే తమ స్థాయి పెరుగుతుందని భ్రమపడుతున్నారని అన్నారు. రాజకీయ విమర్శలు హుందాగా,ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలకు దిగితే రాజకీయంగానే గట్టి సమాధానం చెబుతామని హెచ్చరించారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడంగల్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, తనపై నమ్మకంతో ఓటేసిన ప్రజల రుణం తీర్చుకోవాలని ఎరన్‌పల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో 'బియ్యం మాఫియా'పై 'విజిలెన్స్' కొరడా..!

రాజమండ్రి: రాజమండ్రిలోని పలు బియ్యం స్టోర్లలో విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు.
అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్న దుకాణాల యజమానులపై కేసులు నమోదు.'ఎల్‌నినో'ను సాకుగా చూపుతూ కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు.
రకం కిలో రూ.56, రకం రూ.76కు మించి విక్రయించరాదని అధికారుల ఆదేశం., ఎయతీవసఎఎ, గుంటూరు

కొల్లాపూర్ మార్కెట్ యార్డు కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సభ్యులకు ఘన సన్మానం




కొల్లాపూర్ :కొల్లాపూర్ మార్కెట్ యార్డు కమిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి పసుపుల షమీమ్, వైస్ చైర్మన్ శ్రీ పసుపుల నరసింహ ఁ డైరెక్టర్ .శ్రీ శ్రీమతి .జింకల మౌనిక వెంకటేష్ గార్లను ఎల్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లు సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీ మేనావత్ హనుమంత్ నాయక్ గారు.మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీ జటప్రోల్ శేఖర్ రెడ్డి గారు మాజీ ఎంపీటీసీ స్వామి మరియు రైతులు పాల్గొన్నారు

సత్తెనపల్లి ప్రాంత విద్యుత్ వినియోగ దారులపై సైబర్ నేరగాళ్ల వల


సత్తెనపల్లి: విద్యుత్ శాఖ అధికారులు మని ఫోన్ చేసి, డిజిటల్ మీటర్ అని,వైర్ అని, మీటర్ టెంపర్ అయిందని, జంపింగ్ వస్తుందని వినియోగ దారులను మోసం చేసి 9949832619 నెంబర్ నుండి ఫోన్ చేసి 9885549851నెంబర్ కు ఫోన్ పే చేయండివిద్యుత్ శాఖ రశీదు, మీటర్ పంపుతామని ఎమోంట్ వేపించుకోనినిలువు దోపిడీ చేస్తున్నారు. సత్తెనపల్లి లోని పలువురు విద్యుత్ వినియోగ దారులకు ఫోన్ చేసి కరెంట్ బిల్ కట్టమని లేకపోతే కనెక్షన్ కట్ చేస్తామని బెదిరిస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఎమౌంట్ ఫోన్ పే చేసిన వారు కాల్ చేసి అడిగితే ఇది వరంగల్ మీసేవ అని ఒకసారి కాయిన్ బాక్స్ అని ఒకసారి చెబుతుండటంతో మోసపోయామని సదరు విషయమై డైరెక్టుగా విద్యుత్ శాఖ ఆఫీస్ కి వెళ్లి కొంతమంది వినియోగదారులు వివరణ కోరగా విద్యుత్ శాఖ వారు మేము ఎలాంటి ఫోన్లు కస్టమర్లకు చేయడం లేదని చెబుతున్నారు.
కావునఈ సైబర్ మోసాలపై సైబర్ క్రైమ్, సత్తనపల్లి పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ తగు చర్యలు తీసుకొని విచారించి వినియోగదారులను మోసగాళ్ల వలకు చిక్కకుండా, మరింత మంది మోసపోకుండా తగు సూచనలు చేయాలని విజ్ఞప్తి.
నరిశేటి వేణుగోపాల్, న్యాయవాది, సామాజిక కార్యకర్త

కొల్లాపూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం



కొల్లాపూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పసుపుల షమీమ్, వైస్ చైర్మన్ పసుపుల నరసింహ గార్లను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పెబ్బేటి తేజారెడ్డి, కొప్పునూరు సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం పెద్దకొత్తపల్లిమండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల చంద్రయ్య యాదవ్



మారేడు: మారేడు మాన్ దీన్నే గ్రామానికి చెందిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి పథకం చెక్కులను గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావుసార్ గారి కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మారేడు మాన్ దీన్నే గ్రామానికి చెందిన లబ్ధిదారులు: 1. లిలిశ్రీమతి మేకల మల్లమ్మ 2. శ్రీమతి పెబ్బేటి అలివేలమ్మ గారు ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ బోదాసు నిరంజన్ కొమ్ము నిరంజన్ దస్తగిరి యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావుసార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు

రెవెన్యూ అధికారుల అండతో రెచ్చిపోతున్న రోడ్డు కాంట్రాక్టర్..

- నిబంధనలు పట్టించుకోరు..
- అధికారులంటే లెక్కలేదు..
- సీజ్ చేసినా ఆగని తవ్వకాలు..

రెచ్చిపోతున్న రోడ్డు కాంట్రాక్టర్





దోమ, నవంబర్ 13 (తెలంగాణ డైలీ న్యూస్):
ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ అక్రమ మట్టి దందా యథేచ్ఛగా సాగుతోంది. రోడ్డు పనుల పేరుతో అక్రమ మట్టి తవ్వకాలకు తెరలేపిన సదరు కాంట్రాక్టర్, అధికారుల ఆదేశాలను సైతం గాలికి వదిలేస్తూ తన ఆగడాలను కొనసాగిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి వికారాబాద్ జిల్లా దోమ మండలం అనంతరెడ్డిపల్లి గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకపోయినా ప్రభుత్వ భూములను యథేచ్ఛగా తవ్వుకుంటూ పోతున్నారు. సంబంధిత శాఖల అధికారుల నుంచి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు, మట్టి తవ్వకాలకు అనుమతులు లేనప్పటికీ, ఒక రోడ్డు కాంట్రాక్టర్ నిబంధనలను పూర్తిగా విస్మరించి తన అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నాడు. స్థానికుల ఫిర్యాదుల మేరకు కొద్ది రోజుల క్రితం ఇదే ప్రాంతంలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను గమనించిన మైనింగ్, రెవెన్యూ మరియు పోలీసు అధికారులు రంగప్రవేశం చేశారు. తవ్వకాల స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు నిర్ధారించుకున్నారు. వెంటనే తవ్వకాలను నిలిపివేయించి, ఆ ప్రాంతాన్ని సీజ్ చేయడంతో పాటు సదరు కాంట్రాక్టర్‌పై పోలీసు కేసు కూడా నమోదు చేశారు. అంతేకాకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభు త్వ భూముల నుంచి మట్టిని తరలించడం చట్టరీత్యా తీవ్రమైన నేర మని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టమైన ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు.

– రోడ్డు పేరుతో ఇతర అవసరాలకు తరలింపు..

అయితే, పోలీసుల కేసులకు గానీ, హెచ్చరికలకు గానీ ఆ కాంట్రాక్టర్ ఏమాత్రం భయపడటం లేదు. తన పంథాను మార్చుకోకుండా రాత్రి, పగలు అనే తేడా లేకుండా భారీ యంత్రాలతో తవ్వకాలను మరింత ముమ్మరంగా కొనసాగిస్తున్నాడు. పొక్లెయిన్లు, టిప్పర్ల సహాయంతో ప్రభుత్వ భూమిలోని మట్టిని యథేచ్ఛగా తరలిస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నా డు. రోడ్డు నిర్మాణ పనుల కోసమే మట్టిని తవ్వుతున్నామని పైకి అధికారులకు, గ్రామస్తులకు నమ్మబలుకుతూ.. లోపాయికారీగా ఆ మట్టిని విచ్చలవిడిగా ఇతర అవసరాలకు, ప్రైవేట్ వెంచర్లకు తరలిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు బలమైన విమర్శలు వినిపిస్తున్నాయి.
?పోలీసులు స్వయంగా కేసు నమోదు చేసి సీజ్ చేసినప్పటికీ, కాంట్రాక్టర్ ఇంత ధైర్యంగా తిరిగి తవ్వకాలు జరపడం వెనుక రెవెన్యూ అధికారుల అండదండలు ఉన్నాయని గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల పరోక్ష సహకారంతోనే మట్టి మాఫియా రెచ్చిపోతోందని, అందుకే సీజ్ చేసిన చోట మళ్ళీ తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. రెవెన్యూ అధికారులకు, మైనింగ్ వ్యాపారులకు మధ్య బలమైన లోపాయికారీ ఒప్పందం కుదిరినందువల్లే సంబంధిత రెవెన్యూ యంత్రాంగం ఈ అక్రమాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

– రెవెన్యూ అధికారుల అండతో జోరుగా మట్టి తవ్వకాలు

ఆ రోడ్డు కాంట్రాక్టర్‌పై రెవెన్యూ అధికారులకు ఎందుకు అంత ప్రేమ అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించి, పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ.. సదరు కాంట్రాక్టర్‌ను అధికారులు ఎందుకు వెనకేసుకొస్తున్నారు, ఎందుకు ప్రోత్సహిస్తున్నారనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తులను నిలువునా కొల్లగొడుతున్న ఈ కాంట్రాక్టర్ అహంకార ధోరణిపై అనంతరెడ్డిపల్లి గ్రామస్తులు, స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?ప్రభుత్వ భూములు కనుమరుగవుతుండటం, భారీ టిప్పర్ల రాకపోకలతో గ్రామ రోడ్లు ధ్వంసమవుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన బాధ్యతాయుతమైన అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం వల్లే ఇలాంటి అక్రమ దందాలు పునరావృతం అవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.

– జిల్లా అధికారులు స్పందించాలి...



వికారాబాద్ జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న సదరు కాంట్రాక్టర్‌పై కేవలం నామమాత్రపు జరిమానాలతో సరిపెట్టకుండా, పీడీ యాక్ట్ లేదా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, అలాగే కాంట్రాక్టర్‌కు సహక రిస్తున్న రెవెన్యూ అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పాత్రికేయుల హక్కుల సాధనే నా లక్ష్యం...

- పాత్రికేయుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా..
- ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ రెడ్డి

పరిగి, నవంబర్ 13 (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టి.యు.డబ్ల్యూ.జే – ఐ.జే.యు) వికారాబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షుడిగా పవన్ కుమార్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన రాష్ట్ర స్థాయి పాత్రికేయ నాయకులకు, జిల్లాలోని పాత్రికేయ మిత్రులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ?అనంతరం నూతన అధ్యక్షుడు పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పాత్రికేయ మిత్రులందరూ తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని స్పష్టం చేశారు. మీ అందరి విశ్వాసం, ఆశీర్వాదమే నా బలం. ముందుముందు కూడా ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను” అని ఆయన భరోసా ఇచ్చారు. ?ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తూ శ్రమిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల సంక్షేమం కోసం తాను ముందుండి పనిచేస్తానని పేర్కొన్నారు. పాత్రికేయులకు ఎలాంటి ఆపద వచ్చినా, వృత్తిపరమైన ఇబ్బందులు ఎదురైనా తక్షణమే స్పందించి వారికి పూర్తిస్థాయిలో అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. జిల్లాలోని పాత్రికేయులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. పాత్రికేయుల హక్కుల సాధన కోసం, వారి కుటుంబాల భద్రత కోసం ప్రభుత్వానికి, అధికారులకు వారధిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన పాత్రికేయు లందరికీ ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు, గుర్తింపు కార్డుల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని వివరించారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న పాత్రికేయుల పక్షాన నిలబడటం తన బాధ్యతగా భావిస్తున్నానని, ఏ సమయంలోనైనా మిత్రులు తనను సంప్ర దించవచ్చని సూచించారు. తన ఎన్నికకు సహకరి ంచిన సీనియర్ పాత్రికేయులకు, సంఘం బాధ్యులకు మరోసారి కృత జ్ఞతలు తెలియజేశారు. పవన్ కుమార్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక పట్ల జిల్లాలోని పలువురు పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



మూలకుపడిన స్మార్ట్‌కార్డులు

హైదరాబాద్:హైదరాబాద్ సిటీ: హైదరాబాద్ జిల్లాలో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ ఇంకా కొనసాగుతూనే ఉంది. కొంతమంది లబ్ధిదారులు పోర్టబిలిటీ కింద ఒక చోట రేషన్ సరుకులు తీసుకుంటుండగా, వారికి సంబంధించిన కార్డులు మరో చోట ఉంటున్నాయి. ఫలితంగా రూ.లక్షలు వెచ్చించి ప్రింటింగ్ చేయించిన కార్డులు షాపుల్లో మూలకుపడ్డాయి. కొందరు డీలర్లు సైతం తమ వద్ద ఉన్న కార్డులను పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థను ఆధునీకరించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు బ్యాంకులకు సంబంధించిన క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ముద్రించడంతో పాటు కార్డుపై క్యూఆర్ కోడ్‌ను పెట్టింది. కార్డులు అందుబాటులోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా.. ఇంకా పంపిణీ ప్రక్రియ పూర్తిస్థాయిలో చేయని పరిస్థితి



నెలకొంది.ఇంకా 25 శాతం పెండింగ్ లోనే..జిల్లాలోని 16 మండలాల పరిధిలోని 683 రేషన్ దుకాణాలు న్నాయి. ఇందులో భాగంగా కార్డుల్లోని లెక్కల ప్రకారం మొత్తం 8,43,048 మంది లబ్ధిదారు లకు స్మార్ట్‌కార్డులను ప్రింట్ చేయించారు. ఈ క్రమంలో తొలుత సర్కిళ్లలోని సహాయ పౌరసరఫరాలశాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అక్కడ అవసరమైన ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఇతర పత్రాలను సమర్పించి స్మార్ట్‌కార్డులను పొందాలని అధికారులు సూచించారు. అక్కడి ఆఫీసుకు వెళ్లి తీసుకోవడంలో చాలామంది ఆసక్తి చూపించకపోవడంతో కొన్ని రోజుల క్రితం వాటిని సంబంధిత డీలర్లకు అప్పగించారు. డీలర్ల నుంచి కార్డులు తీసుకెళ్లాలని సూచించి నప్పటికీ ఇంకా కొందరు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది.పోర్టబిలిటీ కింద (ఇతర రేషన్ దుకాణాల నుంచి సరుకులు) తీసుకుంటున్న వారు తమ సొంత షాపుల వద్దకు వెళ్లకపోవడంతో కార్డులు వృథాగా పడి ఉన్నాయి. అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలోని మొత్తం 8,43,048 కార్డు ల్లో ఇప్పటివరకు 6,28,000 పంపిణీ చేయ గా.. మరో 2,15,048 కార్డులు (25శాతం) పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో మహబూబ్‌న గర్, వనపర్తి, గద్వాల్ జిల్లాల నుంచి నగరానికి వచ్చి స్థిరపడిన వారు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ముషీరాబాద్, ఆనీ?ఫనగర్, గోల్కొండ, తమ పరిధిలోని లబ్ధిదారులకు ఇవ్వాల్సిన కార్డులను తమ వద్దే ఉంచుకోవడంతో వాటికోసం కొందరు నిత్యం తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఒక్కోసారి దుకాణాలు మూసి ఉండగా.. మరోసారి సరుకుల పంపిణీలో బిజీగా ఉన్నట్లు చెబుతున్నారని పలువురు వాపోతున్నారు. కార్డులు తీసుకెళ్లాలిస్మార్ట్ రేషన్‌కార్డులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటివరకు కర్డులు పొందని వారు తమకు సంబంధించిన రేషన్ దుకాణాలకు వెళ్లి తీసుకోవాలి.

రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కు?



నల్గొండ : రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మకైందని బీఆర్ఎస్ నాయకులు) ఆరోపించారు. భువనగిరి మండలం అనాజీపూర్ సందనం నాగిరెడ్డి పల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు , రాష్ట్ర సర్పంచ్ పోరం వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మండలం లో ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను భువనగిరి ఎమ్మెల్యే(మీూూ) కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించినా గాని 20 రోజులుగా వడ్లను కొనుగోలు చేస్తాలేరని ఆరోపించారు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కై దళారీ వ్యవస్థకు కొమ్ముకాస్తుందని అన్నారు. కరెంట్ సరిగా లేక పంట పొలాలు ఎండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం దళారులకు రూ. 1800 నుంచి 1900 లకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఇంతవరకు కల్లాలకు భార్డన్ గోనె సంచులను పంపించలేదని ఆరోపించారు. వెంటనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ సింగల్ విండో చైర్మన్ బల్గురి మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోద శ్రీనివాస్ గౌడ్, మదర్ డైరీ డైరక్టర్ కస్తూరి పాండు, నందనం సర్పంచ్ నాగేల్లి గిరిజ రమేష్ గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకులు మట్ట దానంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, బాత్క అశోక్ యాదవ్, బోల్లేపల్లి మాణిక్యం ,ఎలిమినేటి విఠల్ రెడ్డి, చింతల దేవేందర్ గౌడ్, బోల్లేపల్లి అశోక్, ఎదునూరి చంద్రయ్య ,మొలుగు నాగరాజు, మట్ట బాలకిష్ణ గౌడ్, రైతులు ఎలిమినేటి మధుసూదన్ రెడ్డి రెడ్డి, మల్లారెడ్డి , రవీందర్ రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి,రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలం.. స్థానికుల అభ్యంతరం



హైదరాబాద్, నవంబర్ 12: పేద ప్రజలకు గృహవసతి కల్పించాలనే ఉద్దేశంతో రైతుల నుంచి సేకరించిన భూ ముల్లో.. మిగిలిన భూమ ులను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. కాగా.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూమిని ఎలా వేలం వేస్తారంటూ స్థానికులు, బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో భూముల వేలాన్ని భారీ పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు. కాగా.. ఈ వేలంపాట ఈ రోజు (గురువారం) రాత్రి వరకు కొనసాగనున్నట్లు అధికారులు వెల్లడించారు.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని భూములను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. ఇప్పటికి 12 ఫ్లాట్లు వేలం కాగా.. రాత్రి వరకు వేలంపాట కొనసాగుతుందని అధికారులు తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో 15వ ఫేజ్‌లో 2,696 గజాల భూమి మినహాయించి అన్ని భూములను వేలంపాట ద్వారా విక్రయిస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా.. హుడా లేఅవుట్ లేకుండానే భూముల విక్రయాలను నిర్వహిస్తున్నారని.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఎలా వేలం వేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో వేలంపాటను భారీ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు.

'హైడ్రా కమిషనర్, మేడ్చల్ కలెక్టర్‌లు కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోండి'

హైదరాబాద్:అధికారిక విధుల్లో తీరిక లేకుండా పని చేస్తున్నాననే నెపంతో కోర్టు ధిక్కరణ కేసుల్లో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరడం సరికాదని హైకోర్టు వెల్లడించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌కు సంబంధించిన అంశాలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేసింది. వేర్వేరు కేసుల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరిలను వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని డీజీపీ, పోలీస్ కమిషనర్లకు హైకోర్టు బుధవా రం ఆదేశాలు జారీ చేసింది.అధికారులు వ్యక్తిగ తంగా హాజరు కావాలిరంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ గ్రామ సర్వే నెం.626/2ఏఏలో భూమి స్వాధీనానికి సంబంధించి ఈ నెల 11న హైడ్రా కమిషనర్ రంగనాథ్, తహసీల్దార్ అమరలింగం వ్యక్తిగతంగా హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అధికారులు మినహాయింపు కోరడంపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు.కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా భూమిని స్వాధీనం చేసుకోవడంపై



తాజమలుద్దీన్ అలియాస్ మొయినుద్దీన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించాల ంటూ పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే భూమిని స్వాధీనం చేసుకోవడంపై అధికారి వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ మినహాయింపు కోరడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. మినహాయిం పు ఇవ్వాలని విజ్ఞప్తిఎల్‌నినో తీవ్ర ప్రభావం కారణంగా విచ్చ లవిడిగా బోర్లు వేస్తున్నారని, బోర్‌హోల్స్‌ను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకో వడంలో నిమగ్నమై ఉన్నం దున హాజరు నుంచి మిన హాయింపు ఇవ్వాలని హైడ్రా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అయితే రంగనాథ్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరిం చారు. ఈ నెల 17న కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. మల్కాజిగిరి కలెక్టర్‌ను ఆదేశించినాబాచుపల్లి భూములకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో 2025లో కోడూరు అర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకోవడంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్‌ను ఆదేశించినా ఆయన హాజరు కాలేదు.కలెక్టర్ ఎన్నికల అధికారిగా, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?) కార్యక్రమంలో తీరిక లేకుండా ఉన్నందున హాజరు కాలేకపోతున్నానని మినహాయింపు కోరడంఅర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని పై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. అధికారిక విధులతో బిజీగా ఉన్నారన్న కారణం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వడానికి సరిపోదని అన్నారు. ఆయనకు ఇప్పటికే రెండుసార్లు మినహాయింపు ఇచ్చారన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కలెక్టర్ అభ్యర్థనను తిరస్కరించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణను ఈ నెల 25కు వాయిదా వేశారు. ఆరోజు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.

'ఈ క్రైమ్ ఎవరు చేసి ఉంటారో కొంచెం చెప్పు' - 'పోలీస్ జీపీటీ' వచ్చేస్తోంది!

హైదరాబాద్ : సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో ముందుంటున్న తెలంగాణ పోలీసులు మరో ఆధునిక సాంకేతికతను తమ శరనిధిలో చేర్చుకున్నారు. అదే 'పోలీస్ జీపీటీ - ఆఫ్‌లైన్ ఏఐ ఇన్వెస్టిగేషన్ అసిస్టెంట్ ఫర్ పోలీస్ ఆఫీసర్స్'. 'చాట్ జీపీటీ' గురించి విన్నాం కానీ, ఈ పోలీస్ జీపీటీ ఏంటి? అని అనుకుంటున్నారా? ఇదే ఇప్పుడు నేర పరిశోధనలో తెలంగాణ పోలీసులకు అత్యంత నమ్మకమైన నేస్తం కాబోతోంది.కచ్చితత్వానికి, ప్రామాణికతకు పెద్దపీట వేస్తూ క్షేత్రస్థాయిలో దర్యాప్తు అధికారులకు దారి చూపే మార్గదర్శిగా నిలవబోతోంది. నేరం జరిగిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దగ్గరి నుంచి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం నమోదు చేయడం వరకు అన్నీ తానై అంతా దగ్గరుండి సలహాలు, సూచనలు ఇవ్వనుంది. 'ఆస్క్ ఏ క్వశ్చన్ - రీడ్ ఏ డాక్యుమెంట్ - చెక్ ది సోర్స్' అనేది దీని నినాదం. తెలంగాణ పోలీస్ శాఖలో దీన్ని మరో సాంకేతిక విప్లవం అని భావిస్తున్నారు.కచ్చితత్వంతో సమాచారం ఇచ్చేలాచాట్ జీపీటీ ఓపెన్ ఏఐ అనే సంస్థ అభివృద్ధి చేసిన కృత్రిమ మేధస్సుతో కూడిన సంభాషణాత్మక చాట్‌బాట్. వినియోగదారులు అడిగే ప్రశ్నలను సహజ భాషలో అర్థం చేసుకొని మనిషి మాట్లాడినట్లుగానే సమాధానం ఇచ్చే పరిజ్ఞానం దీని సొంతం. ఇదే పనిని ఇప్పుడు తెలంగాణ పోలీస్ శాఖ అంతర్గతంగా



అందుబాటులోకి తెచ్చుకున్న సరికొత్త చాట్‌బాట్ చేయబోతోంది.సాధారణంగా చాట్ జీపీటీ మనం అడిగిన సమాచారాన్ని అంతర్జాలంలో నుంచి వెతికి ఇస్తుంది. ఒకవేళ అంతర్జాలంలో తప్పుదు సమాచారం ఉంటే? చాట్ జీపీటీ దాన్నే అందిస్తుంది. పోలీస్ జీపీటీ మాత్రం అలా కాదు. నేర పరిశోధన గాడి తప్పకుండా ఉండేందుకు అత్యంత కచ్చితత్వంతో సమాచారం అందించేలా దాన్ని రూపొందించారు. క్షేత్రస్థాయిలో దర్యాప్తునకు ప్రధాన ఆధారంగా నిలుస్తున్న స్టేషన్ రైటర్లు, కానిస్టేబుళ్లు, ఎస్సైలు, సీఐల వరకు దీన్ని వినియోగించేలా రూపొందిస్తున్నారు.టీజీ స్పార్క్‌కు బాధ్యతలుప్రస్తుత పరిస్థితు లకు అనుగుణంగా దీని అవసరాన్ని గుర్తించిన డీజీపీ సీవీ ఆనంద్, ఆ బాధ్యతను టీజీ స్పార్క్‌కు అప్పగించారు. ఈ చాట్‌బాట్‌కు పోలీసింగ్ మాన్యువల్, ఎస్ఓపీలు, పోలీస్ శాఖ అంతర్గత సర్క్యులర్‌లతో పాటు బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలను మాత్రమే ఇన్‌పుట్‌లుగా అందించారు. తద్వారా దర్యాప్తు అధికారులకు అవసరమైన సమాచారాన్ని కచ్చితత్వంతో ఈ నాలెడ్జ్ బేస్ నుంచే అందించేలా ఇది రూపొందింది. ఇలా చేయడం వల్ల పోలీస్ శాఖలోని అంతర్గత సమాచారం బయటకు రాకుండా ఉండనుంది.శిక్షల శాతం పెరగనుందా?నేర పరిశోధనను మరింత చురుకుగా, న్యాయస్థానాల్లో అభియోగాలను రుజువు చేయడం, తద్వారా శిక్షల శాతం పెంచేందుకు ఈ పరిజ్ఞానం దోహదపడుతుందని పోలీస్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం శిక్షల శాతం 40లోపే ఉంటోంది.వనితీరు ఎలా ఉంటుందంటే? ఏదైనా సంఘటనపై నేర పరిశోధన గురించి పోలీస్ జీపీటీని అడిగితే ఎలాంటి 'ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని అనుసరించాలనే సమాచారం ఇస్తుంది. ఏదైనా ఫైల్‌ను అప్‌లోడ్ చేస్తే అందులోని ఫొటోలను, టెక్ట్స్?ను స్కాన్ చేసి అన్వేషిం చదగిన అంశంగా మార్చుతుంది. తాను ఇచ్చిన ప్రతి సమాధా నానికి ఏ డాక్యుమెంట్ ఆధారంగా నిలిచిందో చూపిస్తుంది.


ఖాజాగూడ భూదోపిడీలో పెద్దల హస్తం.. రక్షించాల్సిన సర్కారే భక్షిస్తున్న వైనం



హైదరాబాద్: శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని సర్వేనంబర్ 20/1లోని 3.17 ఎకరాల భూదోపిడీ వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. వెయ్యికోట్ల విలువైన బీసీ స్టడీసర్కిల్ స్థలాన్ని సస్‌ఇన్‌ఫ్రాకు కట్టబెట్టి రేవంత్ ప్రభుత్వం చారిత్రక ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్ఎస్ నేత కురువ విజయ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 2020 జనవరి 13న రాసిన లేఖలో సాస్ సంస్థ అనధికారికంగా ఆక్రమించిందనే కారణంతో 1.93 కోట్ల జరిమానా విధించి ఖాళీ చేయించారని గుర్తుచేశారు. నారాయణరెడ్డి కలెక్టర్‌గా ఉన్నప్పుడూ 2025 నవంబర్ 1న 22-ఏలో చేర్చారని చెప్పారు. కానీ ప్రభుత్వ పెద్దల అండతో టైటిల్ వెరిఫికేషన్ లేకుండా హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైడ్రా పరిధిలో అనుమతులిచ్చి, హైరైజ్డ్ భవన నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. ఈ భూ దోపిడీపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.. సీఎస్, సీసీఎల్ఏ, హైడ్రాకు లేఖలు రాసినా ప్రభుత్వంలో చీమ కుట్టినట్యినా లేకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

లిడ్‌క్యాప్ భూముల స్వాహాగచ్చిబౌలి మలం చెరువు ఎదురుగా, దుర్గం చెరువు వెనుక ఉన్న లిడ్‌క్యాప్ (టీజీ లిప్‌కో)కు చెందిన ఆరెకరాల పైచిలుకు 6 వేల కోట్ల విలువైన భూమిని అపర్ణ, వంశీరామ్ బిల్డర్స్‌కు కట్టబెట్టారని దాసోజు నిప్పులు చెరిగారు. ఏక్తా మాల్ పేరిట మొదట ఎకరం తీసుకొని, తర్వాత దాన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌గా మార్చడానికి మిగతా భూమిని కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని దుయ్యబట్టారు.

అక్రమాస్తుల కేసులో డీఎస్పీ భీమ్ రెడ్డికి షాక్.. బినామీ ఆస్తుల అటాచ్



హైదరాబాద్, : నగరంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌లో ఉన్న డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డికి ఆదాయపు పన్ను శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ఆయనకు చెందినవిగా భావిస్తున్న బినామీ ఆస్తులపై కీలక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు రూ.59.4 లక్షల విలువైన ఆస్తులను అధికారులు అటాచ్ చేశారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని ముత్తంగి బృందావన్ గార్డెన్స్‌లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు ఇళ్లను గుర్తించి జప్తు చేశారు. రికార్డుల్లో ఒక్కో ఇంటి విలువ రూ.14.2 లక్షలుగా నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఇళ్లను జీపీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జి.కల్యాణ్ బాబు 2023 జూలైలో ఇంద్రకిరణ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఐటీ విచారణలో వెల్లడైంది. అనంతరం ఎలాంటి నగదు చెల్లింపులు జరగకుండానే ఇళ్లను ఇంద్రకిరణ్ పేరుతో బదిలీ చేసినట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. ఇంద్రకిరణ్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ ఆస్తుల వెనుక అసలు లబ్ధిదారుడు డీఎస్పీ భీమ్ రెడ్డేనని అధికారులు గుర్తించినట్లు సమాచారం.

ఇందిరమ్మ ఇళ్లలో కొత్త ట్రెండ్ - ఇల్లు కట్టడానికి కేవలం 20 రోజులే!

హైదరాబాద్ : ఇంటిని నిర్మించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. కాల్జన్ ఫామ్‌వర్క్ టెక్నాలజీ సహాయంతో కేవలం 15 నుంచి 20 రోజుల్లోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా ఈ మోడల్ ఇంటిని రూపొందిం చారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. కాల్జన్ సంస్థ ఆధు నిక సాంకేతిక పరిజ్ఞానంతో అదే రూ.5 లక్షలతోనే ఇంటిని నిర్మించి ఇస్తుందని పేర్కొన్నా రు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు లు ఈ మోడల్ ఇంటిని పరిశీలి



ంచాలని కోరారు. ఈ టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలన చేయాలని సూచించారు కాల్జన్, రాపిడ్ కాన్ అనే సంస్థలు సొంత టెక్నాలజీతో ఆధునిక పద్ధతిలో రంగా రెడ్డిలోని షాబాద్?లో మోడల్ ఇందిరమ్మ ఇంటిని నిర్మించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కుటుం బాలకు ఇల్లు అందించాలని ఆకాంక్షిస్తున్నాయి - కాలె యాదయ్య, చేవెళ్ల ఎమ్మెల్యే15 నుంచి 20 ఏళ్లు గ్యారెంటీఆధునిక స్టీల్ ఇన్‌ఫ్లుయెన్స్ ఫామ్‌వర్క్ టెక్నాలజీని ఉపయోగించి, ఇందిరమ్మ ఇళ్ల నమూనాలో తమ సంస్థ ఇళ్లను నిర్మిస్తుందని కాల్జన్? యజమాని కార్తీక్ తెలిపారు. ఒక్కో ఇంటిని రూ.5 లక్షల వ్యయంతో 15 నుంచి 20 రోజుల్లో పూర్తి చేసి అందిస్తామన్నారు. నిర్మాణంలో ప్రత్యేక ఉత్పత్తులతోపాటు మోనోలిథిక్ కాంక్రీట్ విధానాన్ని ఉపయోగిస్తున్నట్లు వివరించారు.

4వ వన్డే కోసం కొత్త ఓపెనింగ్ జోడీ.. ఏకంగా 6 మార్పులతో సరికొత్తగా భారత జట్టు..!'



న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఇప్పటికే రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి 2-0 ఆధిక్యంలో నిలిచింది. మూడో వన్డే వర్షం కారణంగా రద్దు కావడంతో, సిరీస్‌ను కైవసం చేసుకోవడానికి భారత్‌కు మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఒక్కటి గెలిచినా సరిపోతుంది. ఈ నేపథ్యంలో, నవంబర్ 13న జరగనున్న నాలుగో వన్డే కోసం భారత జట్టులో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా పగ్గాలను స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ చేపట్టనున్నాడు.కెప్టెన్సీ మార్పు, కీలక ఆటగాళ్ల నిష్క్రమణ..ఈ సిరీస్‌లోని తొలి మూడు వన్డేలకు జట్టును నడిపించిన రెగ్యులర్ కెప్టెన్ శుభమన్ గిల్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించడం విశేషం. టీ20 జట్టుకు పూర్తి స్థాయి కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ వన్డే ఫార్మాట్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించడం ఇదే తొలిసారి. ఇది అతని కెరీర్‌లో ఒక ముఖ్యమైన ఘట్టం. మరోవైపు, న్యూజిలాం డ్‌తో నవంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్ సన్నాహాల కోసం కెప్టెన్ శుభమన్ గిల్, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్, పేసర్ అన్షుల్ కాంబోజ్ వన్డే జట్టును వీడి వెల్లింగ్టన్‌కు బయలుదేరారు. దీంతో ఈ ముగ్గురు కీలక ఆటగాళ్లు చివరి రెండు వన్డేలు ఆడడం లేదు.ముంబై ఇండియన్స్ నుంచి నలుగురు ఔట్.. లిస్టులో ఎవరున్నారంటే..?కొత్త ఆటగాళ్లు, తుది జట్టులో మార్పులు..గిల్, రాహుల్, కాంబోజ్ స్థానాలను భర్తీ చేయడానికి తిలక్ వర్మ, యశ్ ఠాకూర్, కుషాగ్రా భారత వన్డే జట్టులోకి ఎంపికయ్యారు. నాలుగో వన్డేకు తుది జట్టులో వీరిలో ఎవరు చోటు దక్కించుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అంచనా ప్రకారం, తుది జట్టులో పలు మార్పులు ఉండనున్నాయి. అంచనా ప్రకారం తుది జట్టు, కీలక మార్పులు:ఓపెనర్లు: రోహిత్ శర్మకు జోడిగా శుభమన్ గిల్ స్థానంలో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది.బ్యాటింగ్ ఆర్డర్: ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ, ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండనున్నారు.మధ్య వరస: కేఎల్ రాహుల్ స్థానంలో రుతురాజ్ గైక్వాడ్‌కు చేసుకునే అవకాశం ఉంది. సిరాజ్ ఎంపిక కానున్నాడు. అర్ష్‌దీప్ సింగ్, ఆక్యూబ్ నబి, గునూర్ బార్ కూడా తుది జట్టులో భాగం కావచ్చు.

దేశవ్యాప్తంగా మళ్లీ పెరిగిన పాల ధరలు.



సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మరో షాక్ తగిలింది. నిత్యవసరాల ధరలు ఆకాశానంటున్న వేళ మరో పిడుగు పడింది. పాల ధరలు కూడా దేశవ్యాప్తంగా మరోసారి పెరిగాయి. ప్రముఖ డెయిరీ సంస్థ మదర్ డెయిరీ, అమూల్ పాల ధరలను మరోసారి పెంచుతున్నట్లు ప్రకటన చేశాయి. ప్రతీ ఇంట్లో రోజూ పాలు తప్పనిసరిగా ఉపయోగిస్తుంటారు. ఇప్పుడు ధరలు పెరగడం వల్ల పాల వినియోగదారులకు భారీ షాక్ తగిలినట్లయింది.పాల ధరలను అమాంతం పెంచుతూ అమూల్, మదర్ డెయిరీ సంస్థలు ఇవాళ కీలక నిర్ణయం తీసున్నాయి. పెరిగిన కొత్త ధరలు నవంబర్ 12వ తేదీ నుంచే అమల్లోకి రానున్నాయి. దీంతో సామాన్యుడి నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడనుంది. మదర్ డెయిరీ లీటర్ పాలపై రెండు రూపాయల నుంచి నాలుగు రూపాయల వరకు ధరలను పెంచినట్లు ప్రకటించింది.

పాల ధరలను అమాంతం పెంచుతూ అమూల్, మదర్ డెయిరీ సంస్థలు ఇవాళ కీలక నిర్ణయం తీసున్నాయి. పెరిగిన కొత్త ధరలు నవంబర్ 12వ తేదీ నుంచే అమల్లోకి రానున్నాయి. దీంతో సామాన్యుడి నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడనుంది. మదర్ డెయిరీ లీటర్ పాలపై రెండు రూపాయల నుంచి నాలుగు రూపాయల వరకు ధరలను పెంచినట్లు ప్రకటించింది.

ఈ తాజా పెంపుతో ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్ ధర రూ.72 నుండి రూ.76కు చేరుకుంది. ఆవు పాలపై మూడు రూపాయలు పెరగడంతో లీటర్ ధర రూ.65కి చేరుకుంది. ఇక టోన్డ్, డబుల్ టోన్డ్ పాలపై రెండు రూపాయల చొప్పున ధర పెరిగింది. ఈ ఏడాదిలో మదర్ డెయిరీ పాల ధరలను పెంచడం ఇది రెండోసారిగా చెప్పవచ్చు.ఈ తాజా పెంపుతో ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్ ధర రూ.72 నుండి రూ.76కు చేరుకుంది. ఆవు పాలపై మూడు రూపాయలు పెరగడంతో లీటర్ ధర రూ.65కి చేరుకుంది. ఇక టోన్డ్, డబుల్ టోన్డ్ పాలపై రెండు రూపాయల చొప్పున ధర పెరిగింది. ఈ ఏడాదిలో మదర్ డెయిరీ పాల ధరలను పెంచడం ఇది రెండోసారిగా చెప్పవచ్చు.అటు అమూల్ సంస్థ కూడా మరోసారి పాల ధరలను పెంచింది. లీటర్ పాలపై రూ.2 నుంచి రూ.4 వరకు పెంచింది. టోన్డ్ మిల్క్‌పై రూ. 2, ఫుల్ క్రీమ్ మిల్క్‌పై రూ. 4 పెంచింది అమూల్ సంస్థ. రేపటి నుంచి వీటిని అమల్లోకి తీసుకురానుందని ప్రకటించింది. పశుగ్రాసం ధరలు, ప్యాకేజింగ్, ఫ్యూయెల్ చార్జీలు పెరగడమే ధరల పెంపునకు కారణమని ప్రకటన జారీ చేసింది.

పాడి రైతుల వద్ద పాల సేకరణ ఖర్చులు భారీగా పెరగడం వల్లే ధరలు పెంచాల్సి వచ్చిందని తెలిపింది. పాల ధరల పెంపుతో కేవలం పాల ప్యాకెట్ల ఖర్చు మాత్రమే కాకుండా పెరుగు, నెయ్యి, స్వీట్లు, టీ, కాఫీల ధరలు కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మదర్ డెయిరీ, అమూల్ బాటలోనే ఇతర

ఐపీఎల్‌లో రూ.40 కోట్ల బ్లాక్‌మెయిల్ కలకలం.. ఆటగాళ్ల డిమాండ్లతో యజమానులకు టెన్షన్



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ఇంకా సమయం ఉండగానే ఆటగాళ్ల ధరలపై ఆసక్తికర చర్చ మొదలైంది. వచ్చే ఏడాది జరగనున్న మెగా వేలానికి ముందు కొందరు స్టార్ ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు క్రిక్‌బజ్ నివేదిక వెల్లడించింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి పూర్తయింది. రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్ జట్ల మార్పు కూడా అధికారికంగా జరిగింది. హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై మాత్రం ఇంకా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

రిటెన్షన్ కోసం రూ.40 కోట్లు

క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. కొందరు అగ్రశ్రేణి ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు సమాచారం. వేలంలోకి వస్తే భారీ ధర పలికే అవకాశం ఉందని భావిస్తున్న ఆటగాళ్లు ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్ చేసిన ఆటగాళ్ల పేర్లను నివేదిక వెల్లడించలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక ఆటగాడి కోసం వేలంలో చెల్లించిన అత్యధిక ధర రూ.27 కోట్లు. 2025 వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఈ మొత్తానికి కొనుగోలు చేసింది. ఇప్పుడు రూ.40 కోట్ల రిటెన్షన్ డిమాండ్ నిజమైతే ఐపీఎల్‌లో ఆటగాళ్ల ధరల చర్చ మరింత వేడెక్కనుంది.

50 కోట్లకు పెరిగే అవకాశం

ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక్కో జట్టుకు ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ.120 కోట్ల పర్స్ అందుబాటులో ఉంది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలానికి ఈ మొత్తాన్ని సుమారు రూ.150 కోట్లకు పెంచే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. 2027 వేలం ప్రస్తుత వేలం చక్రంలో చివరి మినీ వేలం కానుంది. ఇందులో చాలా జట్లకు ఐదు నుంచి ఆరు ఖాళీలు మాత్రమే ఉండే అవకాశం ఉంది. అయితే 2028 సీజన్‌కు ముందు జరిగే మెగా వేలంలో జట్లు తమ ఆటగాళ్ల బృందాన్ని కొత్తగా నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ మెగా వేలం 2027 డిసెంబర్‌లో జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్నారు.

నవంబర్ 17 వరకు రిటెన్షన్ జాబితా గడువు

ఐపీఎల్ 2027 మినీ వేలానికి సంబంధించి ఆటగాళ్లను కొనసాగించే, విడుదల చేసే జాబితాలను సమర్పించేందుకు బీసీసీఐ గడువును రెండు రోజులు పొడిగించింది. తొలుత నవంబర్ 15గా నిర్ణయించిన చివరి తేదీని నవంబర్ 17కు మార్చింది. ఇక ఆటగాళ్ల వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది.

రూ.1 లక్షను రూ.6.5 లక్షలు చేసిన షేర్.. 2026లో ఏకంగా 500 శాతానికిపైగా రాబడి!



: స్టాక్ మార్కెట్‌లో కొన్ని షేర్లు ఇన్వెస్టర్లకు ఊహించని స్థాయిలో లాభాలను అందిస్తుంటాయి. అలాంటి షేర్లలో ఒకటిగా ప్రస్తుతం రాజ్వి లాజిట్రేడ్ లిమిటెడ్ (ూయిజఱ ూశీస్త్రశ్రీతీఖిఎవ కీూఎ) నిలిచింది. ఈ కంపెనీ షేర్లు 2026లో భారీగా పెరిగి మల్టీబ్యాగర్ స్టాక్‌గా వార్తల్లో నిలిచాయి. ఏడాది ప్రారంభంలో ఈ షేర్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి కొనసాగించిన వారికి కొన్ని నెలల్లోనే ఆ పెట్టుబడి విలువ రూ.6 లక్షలకు పైగా చేరినట్లు నివేదికలు వెల్లడించాయి.

రూ.13 నుంచి రూ.83కు పెరిగిన షేర్ ధర:

2026 ప్రారంభంలో రాజ్వి లాజిట్రేడ్ షేర్ ధర సుమారు రూ.13 స్థాయిలో ఉండేది. నవంబర్ 9, 2026 నాటికి ఈ షేర్ ధర రూ.82.92 నుంచి రూ.83 స్థాయికి చేరింది. ఈ పెరుగుదలతో ఏడాది ప్రారంభం నుంచి సుమారు 535--566 శాతం వరకు రాబడిని అందించినట్లు వేర్వేరు మార్కెట్ నివేదికలు పేర్కొన్నాయి.రూ.1 లక్ష పెట్టుబడి రూ.6.35 లక్షలుగా

ఈ షేర్‌లో ఏడాది ప్రారంభంలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ వద్ద అప్పట్లో సుమారు 7,657 షేర్లు ఉండేవి (రూ.13.06 ధరను పరిగణనలోకి తీసుకుంటే). నవంబర్ 9 నాటి రూ.82.92 ధర ప్రకారం వాటి విలువ సుమారు రూ.6.35 లక్షలకు చేరేది. అంటే పెట్టిన పెట్టుబడిపై సుమారు రూ.5.35 లక్షల లాభం వచ్చినట్లు లెక్క. అయితే ఇది గత ధరల ఆధారంగా వేసిన అంచనా మాత్రమే. బ్రోకరేజ్ ఛార్జీలు, పన్నులు, కొనుగోలు-అమ్మకం ధరల వ్యత్యాసం ఇందులో లెక్కించలేదు.

అసలు ఏం చేస్తుంది ఈ కంపెనీ?

రాజ్వి లాజిట్రేడ్ ఒక లిస్టెడ్ లాజిస్టిక్స్ కంపెనీ. రవాణా, షిప్పింగ్, కార్గో హ్యాండ్లింగ్, వేర్‌హౌసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, ఆఫ్‌షోర్ లాజిస్టిక్స్ వంటి సేవలతో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. గుజరాత్‌లోని గాంధీధామ్ కేంద్రంగా కంపెనీకి కార్యకలాపాలు ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

కంపెనీ ఆర్థిక ఫలితాల్లోనూ వృద్ధి

2026 సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 36 శాతం పెరిగినట్లు. నికర లాభం రూ.13.26 లక్షల నుంచి రూ.53.91 లక్షలకు చేరినట్లు నివేదికలు చెబుతున్నాయి. అలాగే కంపెనీ అప్పులు లేదా బాధ్యతలు మార్చి నెలలోని రూ.15.69 కోట్ల నుంచి సెప్టెంబర్ చివరి నాటికి రూ.9.50 కోట్లకు తగ్గినట్లు తెలిపింది.

ఐపీఎల్‌లోకి మరో 2 కొత్త జట్లు..? బీసీసీఐ మాస్టర్ ప్లాన్ ఇదే..!



ఐపీఎల్ అభిమానులకు ఒక ఆసక్తికరమైన వార్త..! ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మరో రెండు కొత్త జట్లు చేరబోతున్నాయా? ఇప్పటికే పది జట్లతో జరుగుతున్న ఈ మెగా టోర్నీని 12 జట్లకు విస్తరించాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా పుణె, వడోదర నగరాలు కొత్త జట్లకు కేంద్రాలుగా మారే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఒక్కో కొత్త జట్టు విలువ వెయ్యి కోట్ల రూపాయలు కాదు.. ఏకంగా వేల కోట్ల రూపాయలకు చేరవచ్చని అంచనా! అసలు బీసీసీఐ ప్రణాళిక ఏంటి? తెలుసుకుందాం.ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచ క్రికెట్‌లో అత్యంత విలువైన టీ20 లీగ్‌లలో ఒకటి. ఈ టోర్నీకి ఉన్న ఆదరణ, వ్యాపార అవకాశాలను దృష్టిలో పెట్టుకుని మరో రెండు జట్లను చేర్చే అంశంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) ప్రాథమిక చర్చలు ప్రారంభించినట్లు మింట్ కథనం వెల్లడించింది.ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే 2028 సీజన్ నుంచి కొత్త జట్లు బరిలోకి దిగే అవకాశం ఉంది. ముఖ్యంగా తదుపరి మీడియా హక్కుల కాలం 2028 నుంచి 2032 వరకు ఉండటంతో, అదే సమయంలో లీగ్‌ను విస్తరించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కొత్త జట్ల కోసం పరిశీలనలో ఉన్న నగరాల్లో పుణె, వడోదర ముందంజలో ఉన్నట్లు సమాచారం.ముంబై ఇండియన్స్ నుంచి ఔట్.. లిస్టులో ఎవరున్నారంటే..?

ఎక్కువమంది చదివినది: ఎఱఎవశీ: 3.2 ఓవర్లలో 7 పరుగులు.. హ్యాట్రిక్‌తోపాటు 6 వికెట్లు.. టీమిండియా బౌలర్ నయా రికార్డ్ గుర్తుందా..?వడోదర గుజరాత్‌లోని ప్రముఖ క్రికెట్ కేంద్రం. అహ్మదాబాద్‌కు కూడా ఈ నగరం దగ్గరగా ఉంటుంది. ఇప్పటికే గుజరాత్ టైటాన్స్ అహ్మదాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తోంది. దీంతో వడోదరకు కొత్త జట్టు వస్తే గుజరాత్‌లో క్రికెట్ పోటీ మరింత ఆసక్తికరంగా మారవచ్చు.ఇక పుణెకు ఐపీఎల్‌తో పాత అనుబంధం ఉంది. గతంలో పుణె వారియర్స్ ఇండియా, రైజింగ్ పుణె సూపర్‌జెయింట్ జట్లు ఈ నగరానికి ప్రాతినిధ్యం వహించాయి. ఇప్పుడు మళ్లీ పుణెకు కొత్త జట్టు వచ్చే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.మింట్ కథనం ప్రకారం ఒక్కో కొత్త జట్టు విలువ ఒక బిలియన్ డాలర్లకు మించి ఉండవచ్చని అంచనా. అంటే భారత కరెన్సీలో సుమారు 9 వేల కోట్ల రూపాయలకు పైగా ఉండే అవకాశం ఉంది.కొన్ని అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు, పశ్చిమ ఆసియా పెట్టుబడి నిధులు, భారతీయ వ్యాపార సంస్థలు ఈ అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు కథనం పేర్కొంది. అయితే ఇవన్నీ ప్రాథమిక చర్చల దశలో ఉన్న అంశాలే. కొత్త జట్ల యజమానులు ఎవరు? ఎప్పుడు అధికారిక ప్రకటన వస్తుంది? అనే విషయాలపై ఇంకా స్పష్టత లేదు.ఇటీవలే రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల యాజమాన్యాల్లో భారీ పెట్టుబడులు జరిగాయి. ఈ పరిణామాలు ఐపీఎల్ జట్ల వ్యాపార విలువ ఎంతగా పెరుగుతోందో తెలియజేస్తున్నాయి.

రైల్వే టికెట్ల ధరలు తగ్గింపు.. ఏకంగా రూ.75 డౌన్.. ప్రయాణికులకు భారీ గుడ్ న్యూస్..


ప్రయాణికులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ తెలిపింది. కొన్ని రైళ్లల్లో టికెట్ ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించింది. 2027 జనవరి 1 నుంచి ఈ తగ్గింపు అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. క్లాస్‌ను బట్టి ఒక్కో టికెట్‌పై రూ.15 నుంచి రూ.75 వరకు తగ్గవచ్చు. దేశవ్యాప్తంగా ఏకంగా 40కిపైగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. వేగం అందుకోనందున జనవరి 1 నుంచి ఈ రైళ్లకు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ హోదా తప్పించి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు టికెట్ ధరలు వేర్వేరుగా ఉంటాయి. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని టికెట్ ధరలే వీటికి వర్తించనున్నాయి. దాదాపు 47 రైళ్లల్లో టికెట్ ఛార్జీలు తగ్గనున్నాయి.గంటకు 55 కిలోమీటరల్ వేగం అందుకోవడంలో వైఫల్యం చెందినందుకు దేశంలోని 47 సూపర్ ఫాస్ట్



ఎక్స్‌ప్రెస్ రైళ్లను జనవరి 1 నుంచి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగానే పరిగణించనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. సూపర్ ఫాస్ట్ హోదాను తొలగించి సాధారణ ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడపనుంది. దీంతో వీటిల్లో టికెట్ల ధరలు తగ్గుతుండటం సామాన్య ప్రయాణికులకు ఊరటగా చెప్పవచ్చు. అలాగే ఈ రైళ్ల నెంబర్లు, సర్ ఛార్జ్ మారనుండగా.. టైమ్ షెడ్యూల్ ఎప్పటిలాగే ఉంటుంది. రైల్వే నిబంధనల ప్రకారం సూపర్ ఫాస్ట్ ట్రైన్ రెండు దిశల్లోనూ కనీసం గంటకు 55 కిలోమీటర్ల వేగంతో వెళ్లాల్సి ఉంటుంది. రైల్వేశాఖ పరిశీలనలో ఈ రైళ్లు వేగాన్ని అందుకోలేకపోయినట్లు తేలింది. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌లుగా వాటిని మార్చనున్నారు. సెంట్రల్ రైల్వే పరిధిలో జూమీ-పూణే ప్రగతి, ఝా-అయోధ్య కంటోన్మెంట్ తులసితో సహా 18 సర్వీసులు ఉన్నాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో సప్త క్రాంతితో సహా 20 సర్వీసులు ఉన్నాయి. తానక్‌పూర్-ఢిల్లీ, డెహ్రాడూన్-కాథ్‌గోదమ్‌తో సహా మరో ఎనిమిది ఉత్తరాఖండ్ మార్గాలు ఉండగా.. గోవా ఎక్స్‌ప్రెస్ కూడా జాబితాలో ఉంది.

ఛార్జీలు ఎంత తగ్గుతాయంటే..?

ఈ రైళ్లల్లో జనవరి 1 నుంచి సెకండ్ క్లాస్ టికెట్ల ధర రూ.15, స్లీపర్ క్లాస్ ఛార్జీ రూ.30, ఏసీ చైర్ కార్, థర్డ్ టైర్, సెకండ్ టైర్ టికెట్ ధర రూ.45, ఏసీ ఫస్ట్ క్లాస్ టికెట్ల ధర రూ.75



రామాయణ' సినిమాకు మహేష్ బాబు తనయుడి

సూపర్ స్టార్ మహేష్ బాబు తనయుడు గౌతమ్ ఘట్టమనేని త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే ఈ స్టార్ కిడ్ సినిమాల్లోకి రాక ముందే బాగా హైలెట్ అవుతున్నాడు. ముఖ్యంగా ఈ మధ్యన సినిమాలకు రేటింగ్ లు, రివ్యూలు అంటూ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు గౌతమ్. ఇటీవల నాని నటించిన 'ది ప్యారడైజ్' చిత్రానికి షాకింగ్ రివ్యూ అండ్ రేటింగ్ ఇచ్చి వార్తల్లో నిలిచిన గౌతమ్ తాజాగా రామాయణ సినిమాపై తన అభిప్రాయాలను పంచుకున్నాడు. కాగా ఇప్పటివరకు చాలా సినిమాలు చాలా తక్కువ రేటింగ్ ఇచ్చిన గౌతమ్ 'రామాయణ' సినిమాకు 4.5 రేటింగ్ ఇవ్వడం విశేషం. ఈ సినిమా తనను ఎంతో ఆశ్చర్యపరిచిందంటూ ప్రశంసలు కురిపించాడు గౌతమ్. 'రామాయణ' సినిమా చూశాక నా మనసు పూర్తిగా కరిగిపోయింది, మాటలు రావడం లేదు. ఇందులో సీజీఐ, స్క్రిప్ట్, డైరెక్షన్, నటన అన్నీ అత్యద్భుతంగా ఉన్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ ఎప్పటిలాగే అద్భుతమైన నటన కనబరిచారు. కానీ రావణాసురుడి పాత్రలో యష్ నటన మాత్రం నన్ను విపరీతంగా ఆకట్టుకుంది. ఆయన నటన అసాధారణం, అద్భుతం అంతే! ప్రతి ఒక్కరూ కచ్చితంగా చూడాల్సిన సినిమా ఇది. భారతీయ సినిమా సత్తా ఏంటో చాటిచెప్పే ఒక నిజమైన నిదర్శనం ఈ రామాయణం చిత్రం' అని తన రివ్యూలో కొనియాడారు గౌతమ్. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది.ఖురాన్, బైబిల్‌ను మార్చే ధైర్యం ఉందా? శక్తిమాన్ తీవ్ర ఆగ్రహంకాగా నితేష్ తివారీ తెరకెక్కించిన రామాయణ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా నటించాడు. అలాగే సీతాదేవిగా సాయి పల్లవి యాక్ట్ చేసింది. ఇక రావణాసుడి పాత్రలో యష్ అభినయం నెక్ట్స్ లెవెల్ అని చెప్పవచ్చు. వీరితో పాటు సన్నీ డియోల్, శోభన, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, హరీశ్ ఉత్తమన్, ఫైసల్ మాలిక్, వివేక్ ఒబెరాయ్, కునాల్ కపూర్, ముకేశ్ తివారి, అనుపమ్ ఇక రావణాసుడి పాత్రలో యష్ అభినయం నెక్ట్స్ లెవెల్ అని చెప్పవచ్చు. వీరితో పాటుఖేర్, సౌరబ్ సచ్‌దేవ్, రవి దూబే, ఆదినాథ్ కొఠారే, నితీశ్ శర్మ తదితరులు ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. నమిత్ మల్హోత్రాకు చెందిన 'ఫ్రైమ్ ఫోకస్ స్టూడియోస్', యష్‌కు చెందిన 'మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్', 'డీఎన్ఈజీ' సంస్థలు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. ఫేమస్ మ్యూజిక్ కంపోజర్స్ హన్స్ జిమ్మర్, ఏ ఆర్ రెహమాన్ సంయుక్తంగా ఈ సినిమాకు స్వరాలను సమకూర్చారు.



ఓటీటీలోకి వచ్చేసిన 'జైలర్ 2'.. తెలుగుతో సహా 5 భాషల్లో రజనీకాంత్ రూ.830 కోట్ల సినిమా స్ట్రీమింగ్

కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్- దర్శకుడు నెల్సన్ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ సినిమా 'జైలర్ 2'. గతంలో వచ్చిన 'జైలర్' సినిమాకు ఇది సీక్వెల్. దసరా కానుకగా అక్టోబర్ 15న థియేటర్లలో విడుదలైన 'జైలర్ 2' సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కనీవిని ఎరుగని కలెక్షన్లు సాధించి బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టేసింది. రజనీకాంత్ కెరీర్ లోనే కాదు కోలీవుడ్ సినిమా ఇండస్ట్రీ చరిత్రలో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా జైలర్ 2 రికార్డుల కెక్కింది. ఇప్పటివరకు ఈ సినిమాకు సుమారు రూ. 830 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రజనీకాంత్ స్టైల్, స్వాగ్, యాక్షన్ సీకట?్స్, నెల్సన్ డైరెక్షన్ అన్నిటికీ మించి అనిరుధ్ బీజీఎమ్ జైలర్ 2 సినిమాను ఇండస్ట్రీ హిట్ గా నిలిపాయి. కాగా తమిళనాడులో ఇప్పటికీ చాలా చోట్ల జైలర్ 2 సినిమా థియేటర్లలో ఆడుతోంది. బుధవారం (నవంబర్ 11) ఈ సినిమాకు బుక్ మై షోలో 7 వేలకు పైగా టికెట్లు బుక్ అవ్వడం విశేషం. అయితే ఇంతలోనే జైలర్ 2 సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. నవంబర్ 12 నుంచే రజనీ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకొస్తామని ఇదివరకే అధికారికంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే గురువారం అర్ధరాత్రి నుంచే జైలర్ 2 సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ సినిమా పాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కు అందుబాటులో వచ్చేసింది.విద్యాబాలన్ మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడు, యోగిబాబు, మిర్నా మేనన్, రిత్విక్, మేఘనా రాజ్.. ఇలా ఎంతో మంది స్టార్స్ వివిధ పాత్రలు పోషించారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం సమకూర్చారు.

కొత్త ఇంట్లోకి అడుగు పెట్టిన యాంకర్ శ్రీముఖి




స్టార్ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, వాక్చాతుర్యంతో అందరినీ ఇట్టే కట్టిపడేస్తోందీ బుల్లితెర రాములమ్మ. ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై ఉన్న టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం ఈ అందాల యాంకరమ్మ టీవీ షోస్ తో పాటు సినిమా ఈవెంట్లకు కూడా హోస్ట్ గా వ్యవహరిస్తోంది. అలాగే అప్పుడప్పుడు సినిమాల్లోనూ మెరుస్తోంది. వీటితో పాటు అదనంగా పలు వ్యాపారాలను కూడా ప్రారంభించిందీ స్టార్ యాంకర్. ఇక సోషల్ మీడియాలోనూ భారీగా ఆదాయం ఆర్జిస్తోందీ అందాల యాంకరమ్మ. మొత్తానికి ప్రొఫెషనల్ కెరీర్ పరంగా నిత్యం బిజీ బిజీగా ఉంటోంది శ్రీముఖి. ఇదే క్రమంలో ఆస్తులు కూడా భారీగానే కూడబెట్టిందని సమాచారం. ఇప్పటికే హైదరాబాదులో ఆమెకు సుమారు మూడు లగ్జరీ ఇళ్లు ఉన్నాయని తెలుస్తోంది. తాజాగా దీపావళి పండగను పురస్కరించుకుని శ్రీముఖి మరో ఖరీదైన లగ్జరీ ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ కొత్త ఇంటి గృహప్రవేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన పలువురు సినీ ప్రముఖులు, సినీ అభిమానులు శ్రీముఖికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఖురాన్, బైబిల్‌ను మార్చే ధైర్యం ఉందా? శక్తిమాన్ తీవ్ర ఆగ్రహందీపావళి పండుగ సందర్భంగా శ్రీముఖి ప్రత్యేకంగా లక్ష్మీదేవి పూజలు చేసి తమ కొత్త ఇంట్లోకి అడుగు పెట్టారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా శ్రీముఖి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆమె వెంట తల్లిదండ్రులు కూడా ఉన్నారు. కాగా శ్రీముఖి తన ఇంటిని అద్భుతమైన ఇంటీరియర్ డిజైన్ తో తన అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దుకున్నారని తెలుస్తోంది. కాగా విశాలమైన స్థలంలో విస్తరించి ఉన్న ఈ ఇంటి కోసం శ్రీముఖి బాగానే ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. కాగా శ్రీముఖి ఇప్పుడు టాప్ మోస్ట్ యాంకర్. ఒక్కో ఎపిసోడ్ కోసం సుమారు 2.5 లక్షల వరకు రెమ్యూనరేషన్ అందుకుంటోంది. బుల్లితెర కార్యక్రమాలతో మాత్రమే కాకుండా బిజినెస్ వ్యవహారాలు అలాగే సోషల్ మీడియా ద్వారా కూడా శ్రీముఖి భారీగా సంపాదిస్తోంది. ఇలా ప్రతి నెల లక్షల్లోనే సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారీగా ఆస్తులను కూడబెడుతోంది.



పెళ్లి చేసుకున్న అనిరుధ్- కావ్యా మారన్.

ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్ ఓ ఇంటివాడయ్యాడు. ఎస్ఆర్‌హెచ్ కో ఓనర్ కావ్య మారన్ తో కలిసి కొత్త జీవితం ప్రారంభించాడు. బుధవారం (నవంబర్ 11) గ్రీస్ వేదికగా వీరి వివాహం అట్టహాసంగా జరిగింది. ఇరు కుటుంబ సభ్యులతో పాటు తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్, సూపర్ స్టార్ రజనీకాంత్ తదితరులు ఈ గ్రాండ్ వెడ్డింగ్ కు హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. కాగా పెళ్లి వేడుక అనంతరం స్వయంగా అనిరుధ్ పెళ్లి ఫొటోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. వధువు కావ్యతో కలిసున్న ఫొటోను షేర్ చేస్తూ మై వన్స్ ఇన్ లైఫ్ టైమ్.. ఫర్ ఏ లైఫ్ టైమ్' అంటూ క్రేజీ క్యాప్షన్ ఇచ్చాడు అనిరుధ్. తన పోస్ట్ కు లవ్ ఎమోజీ కూడా జత చేశాడు. ప్రస్తుతం కావ్య- అనిరుధ్ ల పెళ్లి ఫొటోస్ సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతున్నాయి. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు కొత్త దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.కాగా గ్రీస్‌లో బీచ్ వెడ్డింగ్‌లు ఎలాగైతే ఘనంగా జరుపుకుంటారో, అదే విధంగా అనిరుధ్, కావ్య మారన్‌ల వివాహం కూడా చాలా వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకలో అనిరుధ్ సంప్రదాయ ఐవరీ లుక్‌లో మెరిశాడు. మ్యాచింగ్ కుర్తా-వేష్టీపై చక్కటి ఎంబ్రాయిడరీ ఉన్న లాంగ్ జాకెట్ ధరించి క్లాసిక్‌గా కనిపించాడు. కావ్య బ్లష్-పింక్ లెహెంగాలో మెరిసిపోయింది. సీక్విన్ వర్క్, సున్నితమైన ఎంబ్రాయిడరీతో ఉన్న లెహెంగా, మ్యాచింగ్ బ్లౌజ్, స్టేట్‌మెంట్ చోకర్, చెవికమ్మలతో ఆమె లుక్ అందరినీ ఆకట్టుకుంది. కో-ఆర్డినేటెడ్ పాస్టెల్ దుస్తుల్లో ఈ జంట ఎంతో ఎలిగెంట్‌గా కనిపించింది.ఈ వివాహానికి కలానిధి మారన్ , అనిరుధ్ కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు. అలాగే రజనీకాంత్, లతా రజనీకాంత్, ఎం.కె. స్టాలిన్, దుర్గా స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్, ఐశ్వర్య రజనీకాంత్, సౌందర్య రజనీకాంత్ సహా పలువురు సినీ తారలు, రాజకీయ ప్రముఖులు ఈ వివాహానికి హాజరయ్యారు. ఇక వివాహం తర్వాత నవంబర్ 21న చెన్నైలో ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ విందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తో సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారని సమాచారం. అలాగే టాలీవుడ్, బాలీవుడ్ నుంచి కూడా పలువురు తారలు వెళ్లనున్నట్లు సమాచారం.





కమల్‌హాసన్ కొత్త సినిమాకు వివాదాల సెగ.. 'సండియర్' పేరుపై రచ్చ!

సండియర్... ఈఒక్క పదం చుట్టూ రాజకీయంగా, సామాజికంగా పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది తమిళనాట. నవంబర్ 7న తన పుట్టినరోజు సందర్భంగా కమల్‌హాసన్ కొత్త సినిమా టైటిల్‌ను ప్రకటించాడు. సండియర్ పేరు వినపడగానే కొన్ని పార్టీలు నొసలు ముడివేశాయి.. మరికొందరు రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్లి అప్పట్లో జరిగిన వివాదాన్ని గుర్తు చేసుకున్నారు. మరికొందరు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు. ఇంకొందరు కమల్‌హాసన్‌పై విమర్శలబాణాలు ఎక్కుపెట్టారు. పాత గాయాలను మళ్లీ కెలికేలా టైటిల్ ఉందంటూ తమిళనాడులోని పుదియ తమిళగం అనే పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. సినిమా పేరు మార్చకపోతే దక్షిణ తమిళనాడులో ఉద్రిక్తతలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది.అంతేకాదు సినిమా టీజర్ కూడా హింసను ప్రేరేపించేలా డిజైన్ చేశారని, ప్రతీకారం రక్తపాతంతోనే తీరుతుంది..అంటూ రెచ్చగొట్టే డైలాగ్స్ ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది కచ్చితంగా సామాజికంగా విద్వేషాలను రెచ్చగొట్టే సినిమానే అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

సండియర్ టైటిల్ వివాదం..ఇప్పుడే కొత్తగా పుట్టింది కాదు. చాలా ఓల్డ్‌ది. 2003లోనే కమల్‌హాసన్ 'సండియర్' పేరుతో సినిమా చేయాలనుకున్నాడు. అప్పట్లోనే పుదియ తమిళగం పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పదం ఆధిపత్య సామాజికవర్గాలను గొప్పగా చూపించడమే కాకుండా, దక్షిణ తమిళనాడులో కత్తుల సంస్కృతిని పెంచే ప్రమాదం ఉందని ఆరోపించింది. ఈవివాదంతో అప్పట్లో సండియర్ షూటింగ్ ఆగిపోయింది. కమల్‌హాసన్ అప్పటి ముఖ్యమంత్రి జయలలితను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు. టైటిల్ మార్చాలని ప్రభుత్వంవైపు నుంచి కూడా ఒత్తిడి వచ్చింది. చివరకు వెనక్కి తగ్గి సినిమా పేరును విరుమాండి'గా మార్చి రిలీజ్ చేశారు కమల్‌హాసన్. అలా అప్పట్లో ముగిసిన వివాదం.. మళ్లీ ఇప్పుడు అదే టైటిల్‌తో కొత్త సినిమా ప్రకటన రావడంతో మళ్లీ తిరిగి మొదలైంది.

'సండియర్' అంటే మొండితనం, దూకుడు, ఆధిపత్య ధోరణి కలిగిన వ్యక్తి, రౌడీ అనే అర్థాలు వస్తాయి. అయితే దక్షిణ తమిళనాడులో ఈ పదానికి ప్రత్యేకమైన సామాజిక, రాజకీయ నేపథ్యం ఉందని పుదియ తమిళగం పార్టీ చెబుతోంది."2003లో సండియర్ పేరుతోనే కమల్‌హాసన్ సినిమా తీసేందుకు ప్రయత్నించి వెనక్కి తగ్గారు. ఇప్పుడు అదే పేరుతో, చేతిలో కత్తి.. రక్తం కారుతున్న దృశ్యాలతో పాటు.. ప్రతీకారానికి ప్రతీకారమే సమాధానం అంటూ ప్రచార చిత్రాలను విడుదలే చేశారు. ఇది దక్షిణ తమిళనాడులో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉంది. మామూలుగా నటుడిగా సినిమా తీస్తే సరే. ఆయన ఇప్పుడు ఒక ప్రజాప్రతినిధి, ఒక రాజ్యసభ ఎంపీ. అలాంటి వ్యక్తి ఇలాంటి సినిమాలు తీయకూడదు" అని పుదియ తమిళగం పార్టీ బాబు

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.